సంపుటి :02 సంచిక :155 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 09, ఆగస్టు 2025



## రేవంత్ కు రాఖీ కట్టిన మంత్రులు

### మేయర్ సుధారాణి కూడా...

**అక్షరదర్బార్, హైదరాబాద్:** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు. మంత్రి కొండా సురేఖ తనకు సొంత సోదరిలాగా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు.

02

## సీఐల బదిలీ

- గణపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా కరుణాకర్ రావు
- మహదేవపూర్ సీఐగా వెంకటేశ్వర్లు
- రవీందర్ కు సీసీఎస్

# 'సమ్మక్క' జలాలు పక్కా!

### త్వరలో వీడనున్న బరాజ్ చిక్కులు

- ఛత్తీస్ గడ్ ముంపు గ్రామాలపై అధ్యయనం పూర్తి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఐఐటీ ఖరగ్ పూర్ బృందం నివేదిక
- చివరి దశ పనులపై ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు
- ఆశాభావం వ్యక్తం చేసిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

03

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం తుపాకులగూడెం సమీపంలో గోదావరిపై నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం తుది దశలో ఉంది. సివిల్ పనులు దాదాపు పూర్తి కాగా, ప్రస్తుతం ఇరిగేషన్‌శాఖ నీటిని నిల్వ చేస్తున్నది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో ప్రారంభోత్సవం కావడానికి ముందు, ప్రభుత్వం కొన్ని కీలక అంశాలను పరిష్కరించాల్సి ఉంది. దీనిపై ఐఐటీ ఖరగ్‌పూర్ బృందం అధ్యయనం ప్రారంభించింది. తాజాగా బృందం రాష్ట్రప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. బృందం బ్యారేజీ బ్యాక్‌వాటర్ వల్ల ఛత్తీస్‌గఢ్‌లోని ముంపు గ్రామాలపై పడే ప్రభావాలను విశ్లేషించింది. నివేదిక ఆధారంగా, తెలంగాణ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో చర్చలు జరిపి, అవసరమైన అనుమతులను పొంది, ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాల్సి ఉంది. – అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## కేటీఆర్.. తడిబట్టతో ప్రమాణానికి సిద్ధమా?

- ఫోన్ ట్యాపింగ్ చేయలేదని ఒప్పుకుంటావా ?
- ఏ గుడికి రావాలో చెప్పు.. నేనూ కుటుంబంతో వస్తా..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ లో మీడియా సమావేశం





## అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

04



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే జీఎస్సార్ సమీక్ష

# ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, నర్సంపేట: ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి రాబోయే భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నర్సంపేట పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు గిరిజన సాంప్రదాయాలు, నృత్యాలు చేస్తూ అమరవీరుల స్తూపం నుండి పాకాల రోడ్డు లోని కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికతను నేర్పింది ఆదివాసీలేనన్నారు. ప్రకృతిని దైవంగా భావించే సాంస్కృతి ఆదివాసి గిరిజనులదని అన్నారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించేందుకు చేస్తున్న కార్యక్రమాల డాక్యుమెంటేషన్ పక్కగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 13 మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు సందర్శించి పరిష్కార నిమిత్తం తన దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనుల హక్కులను రక్షిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఐల బదిలీ

- గణపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా కరుణాకర్ రావు
- మహదేవపూర్ సీఐగా వెంకటేశ్వర్లు
- రవీందర్ కు సీసీఎస్

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: మల్టీజోన్ -1 పరిధిలో ఎనిమిది మంది సర్కిల్ ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ మల్టీ జోన్ -1ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లాలో సీఐల బదిలీలు జరిగాయి. ఊహించినట్లుగానే గణపురం కేంద్రంగా కొత్తగా ఏర్పడిన సర్కిల్ కు సీఐగా చెన్నమనేని కరుణాకర్ రావు నియమితులయ్యారు. ఆయన ఆదిలాబాద్- టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై గణపురం సీఐగా వస్తున్నారు. నూతనంగా ఆవిర్భవించిన గణపురం సర్కిల్ పరిధిలో గోరికొత్తపల్లి, రేగొండ, గణపురం పోలీస్ స్టేషన్లు పనిచేయనున్నాయి. గణపురం తొలి సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా కరుణాకర్ రావు బాధ్యతలు చేపట్టనున్నారు. మహదేవపూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా భూపాలపల్లి సీసీఎస్ సీఐ నల్లగట్ల వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. భూపాలపల్లి సీఎస్బీ సీఐ కే రవీందర్ భూపాలపల్లి సీసీఎస్ సీఐగా నియమితులయ్యారు. గణపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా చెన్నమనేని కరుణాకర్ రావు నియామకం కానున్నారని 'అక్షరదర్బార్' ముందుగానే కొద్ది రోజుల క్రితం కథనం ప్రచురించిన విషయం తెలిసిందే.





# కేటీఆర్.. తడిబట్టతో ప్రమాణానికి సిద్ధమా?

- ఫోన్ ట్యాపింగ్ చేయలేదని ఒప్పుకుంటావా ?
- ఏ గుడికి రావాలో చెప్పు.. నేనూ కుటుంబంతో వస్తా..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ లో మీడియా సమావేశం

అక్షరదర్బార్, కరీంనగర్: బీఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాపింగ్ చేయలేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తడిబట్ట పట్టుకుని ప్రమాణం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు. ఫోన్ ట్యాప్ అయిందని తాను ప్రమాణం చేస్తానని, దమ్ముంటే కేటీఆర్ ఈ సవాల్‌ను స్వీకరించాలని.. ఏ గుడికి రావాలో కేటీఆర్ సమయం చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన ఫోన్‌తో పాటు నాటి పీసీసీ అధ్యక్షుడు, ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ కూడా ట్యాప్ అయిందని ఆరోపించారు. మావోయిస్టు సానుభూతిపరులనే నెపంతో ప్రభుత్వ పెద్దలు తమ నంబర్లను పోలీసులకు ఇచ్చారని ఆయన ఆరోపించారు. కేటీఆర్ వ్యాపారస్తులను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారని, బీఆర్ఎస్ నాయకులతో పాటు సినీ ప్రముఖులు, హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని ఆయన అన్నారు. వ్యవహారంపై బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలని నిలదీశారు. సిట్ తో ఈ కేసు తేలదని, సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాణం చేయడానికి తాను తన భార్య, పిల్లలతో వస్తానని, కేటీఆర్, కేసీఆర్ కుటుంబంతో రావాలని ఆయన సవాల్ విసిరారు. హిందూ దేవాలయాలపై నమ్మకం లేకపోతే, మసీదు లేదా చర్చికి కూడా రావచ్చని ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సంపాదించిన వేల కోట్ల రూపాయలను కేటీఆర్ పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర ఎన్నికల్లో ఫండ్స్ ఇచ్చారని ఆరోపించారు.

# సమ్మక్క జలాలు పక్కా!

- త్వరలో వీడనున్న బరాజ్ చిక్కులు
- ఛత్తీస్ గడ్ ముంపు గ్రామాలపై అధ్యయనం పూర్తి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఐఐటీ ఖరగ్ పూర్ బృందం నివేదిక
- చివరి దశ పనులపై ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు
- ఆశాభావం వ్యక్తం చేసిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం తుపాకులగూడెం సమీపంలో గోదావరిపై నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం తుది దశలో ఉంది. సివిల్ పనులు దాదాపు పూర్తి కాగా, ప్రస్తుతం ఇరిగేషన్ శాఖ నీటిని నిల్వ చేస్తున్నది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో ప్రారంభోత్సవం కావడానికి ముందు, ప్రభుత్వం కొన్ని కీలక అంశాలను పరిష్కరించాల్సి ఉంది. దీనిపై ఐఐటీ ఖరగ్‌పూర్ బృందం అధ్యయనం ప్రారంభించింది. తాజాగా బృందం రాష్ట్రప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. బృందం బ్యారేజీ బ్యాక్‌వాటర్ వల్ల ఛత్తీస్‌గఢ్‌లోని ముంపు గ్రామాలపై పడే ప్రభావాలను విశ్లేషించింది. నివేదిక ఆధారంగా, తెలంగాణ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో చర్చలు జరిపి, అవసరమైన అనుమతులను పొంది, ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాల్సి ఉంది.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ ప్రాజెక్టుపై ఐఐటీ ఖరగ్‌పూర్ అందించిన అధ్యయన నివేదిక ప్రాజెక్టు భవిష్యత్తును తేల్చే పత్రంగా మారింది. ఏటూరునాగారం మండలం తుపాకులగూడెం సమీపంలో నిర్మిస్తున్న ఈ బ్యారేజ్ నిర్మాణం పూర్తయితే తెలంగాణలో సుమారు 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందనున్నది. ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నది. అయితే, బరాజ్ పూర్తయితే ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ నివేదికలో పేర్కొనడంతో, దానిపై ఇప్పుడు మరింత స్పష్టత వచ్చింది. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం, సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం వల్ల ఛత్తీస్‌గఢ్‌లోని కోటూర్, తార్లగూడ, గంగారాం, కంబల్‌పేట వంటి నాలుగు గ్రామాల్లో మొత్తం 40 హెక్టార్ల భూభాగం (10.9 చదరపు కిలోమీటర్లు) ముంపునకు గురవుతుంది. ఈ నివేదికను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో సంప్రదించి అవసరమైన అనుమతులు తీసుకుంటామని తాజాగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు మొత్తం 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. నిర్మాణం పూర్తయితే తెలంగాణలోని ములుగు, జయశంకర్ భూపాలపల్లి వంటి జిల్లాల రైతులకు సాగునీరు అందుతుంది. ఛత్తీస్‌గఢ్‌తో అనుమతులు లభించాక, సమ్మక్క బ్యారేజ్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాజెక్టు పూర్తయితే ఆయా జిల్లాల ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీరడంతో పాటు, రాష్ట్రాభివృద్ధికీ దోహదపడనున్నది.

## బరాజ్ నిర్మాణ లక్ష్యం ఇది..

సమ్మక్క సాగర్ బరాజ్ ప్రధాన లక్ష్యం తెలంగాణలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం. బరాజ్ దేవాదుల ఆనకట్ట కింద 2,51,310 హెక్టార్లు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద 3,04,000 హెక్టార్ల సాగునీటి ప్రాంతాలకు నీరు అందించే లక్ష్యంతో నిర్మించినది. అంతేకాకుండా, చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటిని అందించడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్మించింది. సమ్మక్క బ్యారేజీని మొదట్లో స్థానికులు కంఠనపల్లి బ్యారేజీగా పిలిచేవారు. గ్రామాలను ముంపు నుంచి, భూసేకరణ సమస్యల నుండి కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం 2016లో బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మార్చింది. 2020లో నాటి ప్రభుత్వం బ్యారేజీకి సమ్మక్క అనే పేరు పెట్టారు. బ్యారేజీలో 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. బ్యారేజీకి సమీపంలోనే సమ్మక్క హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ద్వారా 240 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే ప్రణాళికలు ఉన్నాయి. 2021లో బ్యారేజీ సివిల్ పనులు పూర్తయి, ఇప్పటికే నీటిని నింపే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రస్తుతం 70 నుంచి 71 మీటర్ల రిజర్వాయర్ స్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు 2.90 టీఎంసీల నీటిని నిల్వ చేస్తున్నారు. దీని నుంచి దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకూ నీరు వెళ్తాయి. ఈ బ్యారేజీకి సమీపంలోనే ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యం, సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రాంతం ఉన్నాయి.

## బరాజ్‌లోకి భారీగా వరద..

గోదావరిలోకి వరద కొనసాగుతున్నది. బరాజ్‌లో 30 గేట్లను బంద్ చేసి తాజాగా నీటిని నిల్వచేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఎగువ నుంచి 1,13,670 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో బరాజ్ మొత్తం కొన్ని గేట్లను ఎత్తి లక్షకు పైగా క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతానికి బరాజ్ వద్ద 74.20 మీటర్ల నీటి మట్టం నమోదైంది. కాగా, ఎగువన ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఏడు మోటర్లతో గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతుండగా, ఇటీవల మరో మోటర్ ఆన్ చేశారు. ఫేస్-1, 2లో నాలుగు, ఫేస్- 3లో మూడు మోటర్లు ఆన్‌లో ఉండగా ఫేస్-3 లోని మరో మోటర్ ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఫేస్ -1, 2 లో రెండేసి చొప్పున, ఫేస్ -3 లోని నాలుగు కలుపుకోని మొత్తం 8 మోటర్ల ద్వారా రోజుకు 2014 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

## రేవంత్ కు రాఖీ కట్టిన మంత్రులు

### మేయర్ సుధారాణి కూడా...

అక్షరదర్బార్, హైదరాబాద్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు. మంత్రి కొండా సురేఖ తనకు సొంత సోదరిలాగా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. అన్న చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి సీఎం రేవంత్ రెడ్డిని హైద్రాబాద్ లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీ కట్టి, ఆయుష్మాన్ భవ, ఆయురారోగ్యాలతో ఆయన ప్రజాసేవ మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ కు రాఖీ కట్టిన మంత్రులు

### మేయర్ సుధారాణి కూడా...


అక్షరదర్బార్, హైదరాబాద్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు. మంత్రి కొండా సురేఖ తనకు సొంత సోదరిలాగా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. అన్న చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి సీఎం రేవంత్ రెడ్డిని హైద్రాబాద్ లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీ కట్టి, ఆయుష్మాన్ భవ, ఆయురారోగ్యాలతో ఆయన ప్రజాసేవ మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## మహదేవపూర్ సీఐగా వెంకటేశ్వర్లు



అక్షర దర్బార్, కాటారం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సీఐగా నల్లగట్ల వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.భూపాలపల్లి జిల్లా సీసీఎస్ విభాగంలో పని చేస్తున్న వెంకటేశ్వర్లు మహదేవపూర్ కు బదిలీపై రాగా గతంలో మహదేవపూర్ సీఐగా విధులు నిర్వర్తించిన రామచంద్రరావు కరీంనగర్ వన్ టౌన్ కు బదిలీ అయ్యారు.

# సింగరేణిపై భూ నిర్వాసితుల ఆగ్రహం

### పరిహారం, తరలింపుపై నిర్లక్ష్యమంటూ హెచ్చరిక

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఫకీర్‌గడ్డ ఆకుదారివాడ ప్రజలు సింగరేణి యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 2007వ సంవత్సరం నుంచి నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు గ్రామాన్ని పూర్తిగా తరలిస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు మభ్యపెడుతూ కాలం వెళ్ళబుచ్చుతోందని భూ నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. తమ సమస్యలపై ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా, "పైకి పంపించి రిప్లై ఇస్తామని" చెప్పడం, "చైర్మన్‌ను కల్పిస్తామని" హామీ ఇచ్చి కలపకపోవడం సింగరేణి యాజమాన్యానికి పరిపాటిగా మారిందని నిర్వాసితులు వాపోతున్నారు. సింగరేణి జీఎం ఆఫీస్‌కు పనిమీద వెళ్తే కనీసం పట్టించుకోకుండా, జులుం ప్రదర్శిస్తూ, భూ నిర్వాసితులను అవహేళన చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ విషయమై చైర్మన్, డైరెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు గ్రామాన్ని వెంటనే తరలించాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో, ఈ నెలలో క్వారీతో పాటు, వార్నింగ్ పోయే దారిని కూడా దిగ్బంధం చేస్తామని ఆకుదారివాడ, ఫకీర్‌గడ్డ ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుర్ర మనోజ్ గౌడ్, అందాల రమేష్, బుర్ర రాజయ్య, నాగవెల్లి విక్రమ్, వడ్లకొండ శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.







## అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, న్యూశాయంపేట: గ్రామీణ వాతావరణ నేపథ్యం కలిగిన 31వ డివిజన్‌ని గతపాలకులు నిర్లక్ష్యం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్సీ బస్వరాజు  సారయ్య, నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి న్యూశాయంపేటలో రూ.90.50 లక్షలతో రైల్వే ట్రాక్ నుంచి పోచమ్మ ఆలయం వరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ స్థానిక నాయకుల సమన్వయంతో 31 డివిజన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మళ్లీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. శాయంపేట పోచమ్మ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉందని, ఉత్సవాల సమయంలో భక్తులకు అసౌకర్యాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్, పార్టీ నాయకులు సత్తు రమేష్, కృష్ణ, రవీందర్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో బెల్లం చాయ్ స్టాల్ ప్రారంభం

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని హుజురాబాద్ రోడ్డు ఆక్సిస్ బ్యాంక్ ప్రక్కన తెలంగాణ బెల్లం చాయ్  ఆదివారం ప్రారంభిస్తున్నట్లు బెల్లం చాయ్ యజమాని, టి హెచ్ ఆర్ సేన దాసరి రవి తెలిపారు. దాసరి రవి మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, పరకాల పట్టణ 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పాల్గొంటున్నారని తెలిపారు. ఆర్గానిక్ బెల్లం చాయ్ తో పాటు టీ, కాఫీ, మ్యాక్ టైల్స్ మిల్క్ షేక్ లాంటి వెరైటీలను పరకాల పట్టణ ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి పరకాల పట్టణ ప్రజలు ప్రముఖులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## ఎల్లుండి వరకు 'స్పెషల్' వసూళ్లు

### ప్రయాణికులకు పండుగ క్షవరం

### ఆర్టీసీ యాజమాన్యం బాదుడు




అక్షరదర్బార్, హైదరాబాద్: రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి, అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నది. పెంచిన చార్జీ సుమారు 50శాతం వరకు అధికంగా ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. మరోవైపు  స్పెషల్ ఛార్జీలు సోమవారం వరకు మాత్రమే వర్తిస్తాయని, ఆ తర్వాత సాధారణ ఛార్జీలు అమలులోకి వస్తాయని ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా నడుపుతున్న ప్రత్యేక బస్సులకు అయ్యే నిర్వహణ ఖర్చులు, డీజిల్ ఖర్చులను భర్తీ చేసుకోవడానికి ఈ అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వివరించింది. ముఖ్యంగా, రద్దీ లేని మార్గాల్లో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఖాళీ బస్సులను తిరిగి రప్పించాల్సి వస్తుంది. దీనికోసం అయ్యే వ్యయాన్ని భరించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ఛార్జీల సవరణ 2003లో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 16 ప్రకారం జరిగింది. ప్రత్యేక బస్సులను గుర్తించడానికి వాటి ముందు భాగంలో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ వెల్లడించింది. సాధారణ బస్సుల్లో ఎటువంటి ఛార్జీల పెంపు ఉండదని స్పష్టంగా పేర్కొంది.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే జీఎస్సార్ సమీక్ష

అక్షరదర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం సింగరేణి జీఎం కార్యాలయంలో సింగరేణి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింగరేణి ఏరియా ఆసుపత్రి పనితీరు, వైద్యుల సేవలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సదుపాయాల కల్పనపై చర్చించారు. కార్మికుల సమస్యలు, గృహ వసతి, భద్రతా చర్యలు, సింగరేణి పార్క్, సింగరేణి వార్డ్ లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష జరిపారు. కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి మేనేజ్‌మెంట్‌ను



ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జీఎం పర్సనల్, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్, వివిధ డిపార్ట్ మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్: రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ రూ.5 లక్షల రైతు బీమా చేయిస్తున్నదని,18 నుంచి 59 సంవత్సరాల (14-08-1966 14-08-2007 మధ్యలో పుట్టిన వారు) రైతులు అర్హులని, కొత్తగా 05-07- 2025 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ అర్హులని పేర్కొన్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్నా రైతులు నామిని పేరు కానీ.. ఏదైనా కరెక్షన్స్ చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద  చేయించుకోవాలని అన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

## పరకాలలో ఘనంగా పద్మశాలి జంధ్యాల పండుగ

అక్షర దర్బార, పరకాల: రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో జంధ్యాల పండుగ ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బాసనీ దయాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి పోప అధ్యక్షుడు డా. పోతని రాజేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశాలిలకు గాయత్రీ యజ్ఞం ప్రాముఖ్యతను ఈ సందర్భంగా డా. రాజేశ్వర ప్రసాద్ వివరించారు. ఈ వేడుకలో చిట్స్ అధ్యక్షుడు రాచర్ల అశోక్, పోప ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, చిట్స్ కోశాధికారి రాజేందర్, ఇతర కుల బంధువులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

అక్షర దర్బార్, వెంకటాపురం (నూగూరు) : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు. తమ సహజ వనరులపై సర్వ హక్కులు తమకే ఉన్నాయని, వాటిని కొల్లగొడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు. డా. బోడెబోయిన జయరాం అధ్యక్షతన జరిగిన సభలో, ఆదివాసీ చట్టాలు అమలు చేయకుంటే స్వయం పాలన ప్రకటించుకుంటామని నేతలు హెచ్చరించారు. విద్య, వైద్యం, ఉపాధికి నోచుకోవడం లేదని, ఖనిజాల కోసమే తమపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలపై దమనకాండ కొనసాగిస్తున్నాయని, పెసా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నాయని నాయకులు ఆరోపించారు. కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రధాన రహదారిపై భారీ ప్రదర్శన చేస్తూ "స్వయం పాలన ప్రకటించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనతో రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.






## ఆర్టీసీకి అండగా రాఖీ ప్రేమ

### డ్యూటీలో ఉన్న డ్రైవర్లకు రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లు

పరకాల, అక్షర దర్బార్: అన్నచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ రోజున, ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడానికి డ్యూటీలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ సోదరులకు తమ అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి ప్రేమను చాటుకున్నారు. ఈ సంఘటన పరకాలలో అందరినీ ఆకట్టుకుంది. పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్ పోచనపల్లి లక్ష్మణ్‌కు ఆయన అక్కాచెల్లెళ్లైన మామిడి పద్మ మరియు నేరెళ్ల లక్ష్మి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, వరంగల్ టు డిపోకు చెందిన పాలకుర్తి తిరుపతికి కూడా ఆయన సోదరి రాఖీ కట్టి తమ ఆప్యాయతను పంచుకున్నారు. ప్రజల సేవలో నిమగ్నమైన తమ సోదరులకు రాఖీ కట్టే అవకాశం లభించడం పట్ల అక్కాచెల్లెళ్లు ఆనందం వ్యక్తం చేశారు.



## డీఏవో అంత్యక్రియల్లో ఫర్టిలైజర్స్ అసోసియేషన్

అక్షర దర్బార్, కాటారం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరు నాయక్ గుండెపోటుతో అకాల మృతి చెందారు. ఈ క్రమంలో జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ తరుపున సంపూర్ణ బందుకు పిలుపునిచ్చి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి మృతుకి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కటకం అశోక్, కాటారం మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్,భూపాలపల్లి మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నలిగేటి సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఒళ్లల రాంబాబు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

**డిజిటల్ విప్లవంలో భాగంకండి!**

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : aksharadarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915